మహబూబ్‌నగర్ : జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న డీఐజీ ఎల్ఎస్ చౌహాన్, ఎస్పీ జానకి

నవాబ్‌పేటలో..

మహబూబ్‌నగర్ కలెక్టరేట్ : జెండా వందనం చేస్తున్న అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, డీఆర్వో రవికుమార్

నారాయణపేట టౌన్ : మార్కెట్ యార్డులో పాల్గొన్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

మూసాపేట : అడ్డాకుల రెవెన్యూ కార్యాలయం వద్ద..

మూసాపేట పోలీస్‌స్టేషన్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న ఎస్సై వేణు

దేవరకద్ర : ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద..

జడ్చర్ల : ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద..

మాగనూర్ : జెండాకు సెల్యూట్ చేస్తున్న ట్రైనీ కలెక్టర్ గరిమానరుల

మద్దూర్ : కొత్తపల్లి రెవెన్యూ కార్యాలయంలో..

నారాయణపేట : జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎస్పీ యోగేశ్ గౌతమ్

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

జిల్లా వ్యాప్తంగా | అంబరాన్నంటిన గణతంత్ర సంబురాలు

- మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల వ్యాప్తంగా రిపబ్లిక్ వేడుకలు
- ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో ఎగిరిన మువ్వన్నెల జెండా
- ఆకట్టుకున్న జాతీయ నాయకుల వేషధారణలు
- హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు

మహబూబ్‌నగర్ : జాతీయ జెండాను ఎగురవేసి సెల్యూట్ చేస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పీ

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంతోపాటు అన్ని మండలాల్లో ఆదివారం మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, వివిధ పార్టీల కార్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సేవ కేంద్రాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధు లు, అధికారులు, సర్పంచ్‌లు, నాయకులు, యువకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, జనవరి 26

మహబూబ్‌నగర్ అర్బన్ : జెండావిష్కరిస్తున్న డీవైఎస్‌వో శ్రీనివాస్

దేవరకద్ర రూరల్ : కౌకుంట్ల జెడ్పీహెచ్ఎస్‌లో..

నారాయణపేట : పేట పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

కృష్ణ మండల కేంద్రంలో..

మరికల్ : దేవాలయం ఎదుట జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న గ్రామస్తులు

నారాయణపేటరూరల్ : పేట ఎమ్మార్సీ వద్ద విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న అధికారులు

పాలమూరు : రూరల్ రెవెన్యూ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసిన తాసీల్దార్ సుందర్‌రాజ్

జడ్చర్ల : విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న స్మార్ట్ వండర్స్ ప్రిన్సిపాల్, సిబ్బంది

జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పునరంకితమవ్వాలి

- కలెక్టర్ సిక్తాపట్నాయక్

పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే

నారాయణపేట, జనవరి 26 : జిల్లా సర్వతోముఖాభివృద్ధికి మనమంతా పునరంకితమవ్వాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన వేడుకలకు ముఖ్య అతిథులుగా కలెక్టర్ సిక్తాపట్నాయక్, ఎస్పీ యోగేశ్‌గౌతమ్, ఎమ్మెల్యే పర్ణికారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అనేక పథకాలు, కార్యక్రమాలు రూపొందించి అమలు చేస్తుందన్నారు. యువతకు ఉపాధి, ఉద్యోగాల కల్పన, నైపుణ్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థలకు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరిమనరుల, ఆర్డీవో రాంచందర్, అదనపు ఎస్పీ రియాజ్ హుల్‌హక్, మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ, మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు, పురప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

సంప్రదాయ నృత్యం చేస్తున్న చిన్నారులు

మహబూబ్‌నగర్, జనవరి 26 : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ విజయేందిర బోయి ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్వాతంత్ర్య సమర యోధులను సన్మానించారు. అటవీ, వ్యవసాయ, పశువైద్య, పాఠశాల విద్య, వైద్యం, మహిళా శిశు సంక్షేమం, మిషన్ భగీరథ, మత్స్యశాఖ, చేనేత జౌళి శాఖ, ట్రాఫిక్ పోలీసు తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆమె తిలకించారు. రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆలరింపజేశాయి. వివిధ పాఠశాలలకు చెందిన బాలబాలికలు చూడచక్కని నృత్య రీతులను అలవోకగా ప్రదర్శిస్తూ ఔరా అనిపించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబుదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ అనిత, ఎస్పీ జానకి, అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, డీఆర్‌వో రవికుమార్, ఆయా శాఖల జిల్లా అధికారులు ఉన్నారు.

అనుమానాస్పదంగా

యువకుడి మృతి

ఊట్కూర్, జనవరి 26 : కుటుంబ కలహాలతో వ్యక్తి అనుమానాస్పద మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. స్థానికుల కథనం మేరకు మండలంలోని పెద్దజట్రం గ్రామానికి చెందిన కే.మారెప్ప, వెంకటమ్మ దంపతుల కుమారుడు రవి (26) రెండేళ్ల కిందట మల్లేపల్లికి చెందిన నారాయణ, జయమ్మ దంపతుల కుమార్తె లక్ష్మితో పెళ్లి జరిపించారు. ఏడాది కిందట ప్రమాదవశాత్తు రవి చేయి విరిగిపోవడంతో ఆర్థిక ఇబ్బందులు అధికమై సోదరుల మధ్య గొడవలు మొదలయ్యాయి. కుటుంబ కలహాలతో మనస్థాపం చెందిన యువకుడు శనివారం తెల్లవారుజామున ఇంట్లో అనుమానాస్పద మృతి చెందగా, తన భర్త మృతికి అతని సోదరులు, కుటుంబ సభ్యులే కారణమని పేర్కొంటూ భార్య లక్ష్మి ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఘటపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు గ్రామానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పేట జిల్లా దవాఖానకు తరలించి మార్చురీలో భద్రపరచారు. ఈ విషయమై ఎస్సై కృష్ణంరాజును వివరణ కోరగా రవి మృతిపై తమకు ఫిర్యాదు అందకపోవడంతో కేసునమోదు చేయలేదని తెలిపారు.

క్రీడాకారుడికి సన్మానం

క్రీడాకారుని సన్మానిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ అర్బన్, జనవరి 26 : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-14 క్రికెట్‌కు ఎంపికైన హైదరాబాద్ అంబర్‌పేట్‌కు చెందిన శ్రీనాథ్‌గౌడ్‌ను న్యూటౌన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సన్మానించారు. క్రికెట్‌లో ప్రతిభను కనభరిచి జాతీయస్థాయి జట్టులో స్థానం సంపాదించాలని బాలుడిని ఆశీర్వదించాడు.

ఉర్దూ సాహిత్యంలో పీహెచ్‌డీ పొందడం గర్వకారణం

నారాయణపేట, జనవరి 26 : మండలంలోని కొల్లంపల్లికి చెందిన సయ్యద్ అహ్మద్ హుస్సేనీ ఉర్దూ సాహిత్యంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పొందడం గర్వకారణమైన విషయమని ఆల్ మక్కా ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు అల్హాజ్ ఖలీల్ అహ్మద్ తాజ్, మాడ్రన్ హైస్కూల్ కరస్పాండెంట్ అబ్దుల్ ఖాదిర్ అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆల్ మక్కా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో అబ్దుల్ రహమాన్, ఐజాక్, జాఫర్ చాంద్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327012-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

హోరాహోరీగా ఫ్రెండ్లీ క్రికెట్ పోటీలు

- విజేతగా నిలిచిన డాక్టర్స్ టీం

ప్రింట్‌మీడియా సభ్యులకు రన్నరప్ ట్రోఫిని అందజేస్తున్న డీఎస్పీ వెంకటేశ్వర్లు

జడ్చర్ల, జనవరి 26 జడ్చర్లలోని మినీ స్టేడియం గ్రౌండ్‌లో రిపబ్లిక్‌డే సందర్భంగా ఫ్రెండ్లీ క్రికెట్ టౌర్నమెంట్‌లో జరిగిన హోరాహోరీ పోరులో డాక్టర్స్‌జట్టు ఫైనల్‌ల్లో విజేతగా నిలిచింది. ప్రింట్ మీడియా టీం రన్నర్‌గా నిలిచింది. రిపబ్లిక్‌డేను పురస్కరించుకొని జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జునగౌడ్, టౌన్‌సీఐ ఆదిరెడ్డి ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ టౌర్నమెంట్‌లో పోలీస్‌జట్లు, ప్రింట్‌మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, డాక్టర్స్, న్యాయవాదులు మొత్తం ఐదు టీంలు పాల్గొనగా పోటీలను జడ్చర్ల కోర్టు న్యాయమూర్తి ముద్దాసిర్ ప్రారంభించారు. ఇందులో ముందుగా న్యాయవాదుల టీం వర్సెస్ డాక్టర్స్ టీంలు పోటీ పడగా డాక్టర్స్ టీం గెలుపొందింది. అదేవిధంగా రెండో మ్యాచ్‌లో పోలీస్‌టీం వర్సెస్ ఎలక్ట్రానిక్ మీడియా టీం పోటీపడగా ఎలక్ట్రానిక్‌టీం గెలుపొందింది. సెమి ఫైనల్లో ప్రింట్‌మీడియాటీం వర్సెస్ ఎలక్ట్రానిక్ మీడియా టీంలు పోటీపడగా ప్రింట్‌మీడియా టీం గెలుపొంది ఫైనల్‌కు చేరింది. ఫైనల్లో ప్రింట్‌మీడియా వర్సెస్ డాక్టర్స్‌టీం పోటీపడగా ఇందులో డాక్టర్స్‌టీం స్వల్ప రన్స్‌తో గెలుపొంది ట్రోఫిని చేజిక్కిచ్చుకున్నది. రన్నరప్‌గా ప్రింట్‌మీడియా టీం నిలిచింది. క్రికెట్ పోటీల్లో గెలుపొందిన జట్లకు, రన్నరప్‌గా నిలిచిన జట్లకు మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు ట్రోఫీలతోపాటు మెడల్స్‌ను అందజేశారు. అదేవిధంగా బెస్ట్‌బౌలర్, బెస్ట్‌కీపర్, మ్యాన్‌ఆఫ్‌దిమ్యాచ్, బెస్ట్ వికెట్‌కీపర్, అత్యధిక రన్స్, చేసిన క్రీడాకారులకు మెమొంటోలను అందజేశారు. ఈ టౌర్నమెంట్‌ను ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి సందర్శించి కొద్ది సమయంపాటు క్రికెట్ ఆడారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, డాక్టర్స్‌టీం కెప్టెన్ సందీప్, ప్రింట్‌మీడియా కెప్టెన్ నర్సింహారెడ్డి, పోలీస్‌టీం కెప్టెన్ నాగార్జునగౌడ్, ఎలక్ట్రానిక్ మీడియా కెప్టెన్ డెవిడ్, న్యాయవాదుల టీం కెప్టెన్ జంగయ్య, టౌన్‌సీఐ ఆదిరెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శివకాంత్, రాజు పాల్గొన్నారు.

ట్రోఫితో టోర్నీ విజేత డాక్టర్స్ జట్టు